

మెయిన్‌లో...

జాతీయ రహదారిపై నిలువుదోపిడీ

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 10 జూన్, 2024 | పేజీలు : 3

# కూలితే ప్రమాదమే

## రహదారి వెంట కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్లు



### తొలగించకుండా వదిలేసిన అధికారులు

**ప్రజాపక్షం/మోత్కూర్ :** నార్కట్ పల్లి ప్రధాన రహదారి వెంట ఉన్న భారీ వృక్షాలు ఎండి ప్రమాదకరంగా మారాయి. మోత్కూరు మున్సిపాలిటీ పరిధి దర్మపురం గ్రామ శివారులో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు కొన్ని ఎండిపోయాయి. అధికారులు వాటిని తొలగించకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఏ సమయంలోనైనా కూలడానికి సిందంగా వున్నాయి. ఎండి పోయిన చెట్ల కొమ్మలు తరుచూ రహదారిపై విరిగి పడుతున్నాయి. ఈ మధ్యకాలంలో తరచూ గాలి వానలు వస్తున్నాయి. ఇటీవలే వీచిన, ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విరిగి, రోడ్ పైనే పడి, రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. రాత్రి సమయం కావడంతో ఎలాంటి ప్రాణహాని జరుగలేదు. వాహనాల పై కూలితే భారీ ప్రాణ నష్టం జరగడానికి ఆస్కారం ఉన్న, వాటిని తొలగించడం లో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అకాల వర్షాలు, ఇదురురు గాలులు విస్తుండడం తో ఈ దారిన వెళ్ళే వాహన దారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు ఎండిపోయి సంవత్సరాలు గడిచిన అధికారులు ఎవరూ తొలగించడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి, వీటి వల్ల ప్రమాదం చోటు చేసుకోక ముందే వీటిని తొలగించాలని, వాహనదారులు కోరుకుంటున్నారు.

## మహోత్సవంలో ఎమ్మెల్యే సామేల్



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** మండలంలోని వెలిశాల గ్రామంలో ఆదివారం జరిగిన బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామప్రజలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవతలు పూజించడం వలన సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సంవత్సరం వర్షాలు కురిసి చెరువులు,కుంటలు నిండి రైతులు తమకు తోచిన పంటలు వేసి అధికదిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పాలకుర్తి రాజయ్య, ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్‌నాయక్, మండల నాయకులు సుంకరి జనార్ధన్,గ్రామ పార్టీ అధ్యక్షులు దూపటి అశోక్,మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ,రాములు,కాంగ్రెస్ జిల్లా నాయకులు,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, పేరాల విరేష్, దుప్పటి మల్లయ్య, కుమ్మాం సతీష్, తిరుమణి యాదగిరి,వేణు రావు,రాములునాయక్,వై.నవీన్,కిస్ట్ నాయక్ పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల సందర్శన



**ప్రజాపక్షం/యాదాద్రి :** గ్రూప్1 పరీక్ష సందర్భంగా భువనగిరి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, నవభారత్ కాలేజ్, మాంటిసోరి స్కూల్ లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. మొత్తం 9 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా జరిగిన గ్రూప్1 పరీక్షకు 3,349 మంది అభ్యర్థులకు గాను 2,538 మంది అభ్యర్థులు (75.78%) హాజరయ్యారు. 811 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్ హాజరయ్యారు.



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ నేపథ్యంలో స్థానిక ఏ.వి.ఎం ఉన్నత పాఠశాల, సిద్ధార్ధ హైస్కూల్, స్పందన డిగ్రీ, పిజి కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట నందు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినామని అన్నారు. కేంద్రాల్లో బయోమెట్రిక్, హాజరుశాతం,గైర్హాజరు వివరాలు,మెడికల్ స్టాల్స్‌ను, అభ్యర్థుల పరీక్ష నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఈవో శిరీష,జిల్లా అధికారులు, సెక్టార్ అధికారులు, చీఫ్ సూపరింటెంట్లు, అబ్జర్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షరదిగ్గజం రామోజీరావుకు నివాళులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** పట్టణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టియూడబ్ల్యూజే) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్షర దిగ్గజం, మీడియా మొగల్ చెరుకూరి రామోజీరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.ఆదివారం పట్టణంలో యూనియన్ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టియూడబ్ల్యూజే ( ఐజేయు) జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్షర యోధుడిగా రామోజీరావు సమాజానికి విశేషమైన సేవలు అందించారని కొనియాడారు.జర్నలిస్టు రంగానికి విశేషమైన సేవలందించి పత్రికా రంగానికి ప్రత్యేకమైన గుర్తింపును తీసుక వచ్చారన్నారు.గ్రామీణ ప్రాంతంలోని జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేసిన రామోజీరావు సేవలు అజరామరమైనవని అన్నారు. మీడియా రంగంలో మొదటి తరానికి రామోజీరావు ద్వారా ఎంతో గుర్తింపు లభించిందన్నారు.తెలుగు రాష్ట్రాల స్థాయిలో జర్నలిజాన్ని కొత్త పుంతలు తొక్కించినారని కొనియాడారు.జర్నలిజంలో క్రమశిక్షణ నేర్పిన,ఉన్నత విలువలు పాటించిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నూకల నరేందర్ రెడ్డి,పిల్లలమర్రి శ్రీనివాస్,సోమగాని రాంప్రసాద్, షేక్ జానిపాషా,పెందుర్తి భాస్కర్, ఇట్టిమళ్ల రామకృష్ణ,రమణ పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బిసిలకు కేటాయించాలి

ప్రజాపక్షం / మిర్యాలగూడ : మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహిళకు జనరల్ అయినందున బీసీ మహిళకు పదవిని కేటాయించాలని మిర్యాలగూడ బీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బీసీ భవన్ వద్ద బీసీ జేఏసీ సమావేశం నిర్వహించగా జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, అన్నభీమోజు నాగార్జునచారి, పగిడి మర్రి గోవర్ధన్, రాపోలు పరమేష్, రామకృష్ణరాజులు మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. తక్షణమే ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ 2007లో ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక బీసీ మాత్రమే మార్కెట్ చైర్మన్ అయ్యాడని అన్నారు. దీంతో బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా మార్కెట్ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని బీసీలకు అన్ని రంగాల్లో సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఈశ్వరచారి, కవిత, సర్పాల వెంకన్నయాదవ్, జయరాజు, రాయించు సైదులు, నాగవల్లి ఉపేందర్, అశోక్, అమృతం రవీందర్, నాగభూషణం, గుడిపాటి కోటయ్య, మురళీయాదవ్, యుగేందర్, వెంకటేశ్వర్లు యాదవ్, నాగేందర్, పట్టాభి, సుబ్బారావు, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రజాపక్షం/నార్కట్ పల్లి : జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. నార్కట్ పల్లి ఎస్సై అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణ శివారులో గుర్తు తెలియని వ్యక్తి, ట్రాన్స్ జెండర్ తో కలిసి పంజాబీ ధాబా ఎదురుగా ఉన్న ఎన్ హెచ్ 65 రోడ్డును దాటుతుండగా అదే సమయంలో హైదరాబాద్ వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనము రోడ్డు దాటుతున్న ఇద్దరు వ్యక్తులకు టక్కరి ఇవ్వగా గుర్తు తెలియని మగ వ్యక్తి తలకు బలమైన రక్త గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. ట్రాంజెండర్ కు స్వల్ప గాయాలు కాగా యి డయల్ 100 కాల్ రాగా,100 కాల్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ శీను, శివలు వెళ్లి మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తిని ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా నల్లగొండ మార్చరికి తరలించి, గాయాలైన వ్యక్తిని హాస్పటల్ కు తరలించినారు గుర్తుతెలియని వ్యక్తి గురించి ఎవరూ రానందున డయల్ 100 కాల్ పి సి శ్రీనివాస్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య



ప్రజాపక్షం/చండూరు : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో నమోదు సంఖ్య పెంచేందుకు గ్రామ ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు సహకరించాలని పడమటితాళ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల ధనయ్య అన్నారు. ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బడి పిల్లల్లు, తల్లిదండ్రులతో కలిసి బడిబాట కార్యక్రమం చేపట్టి ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి చదువుకునే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని విద్యార్థులకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు నారి మళ్ల నర్మద, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లన్న గెలుపు పట్ల హర్షం

ప్రజాపక్షం / మిర్యాలగూడ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్ హర్షం ప్రకటించారు. జర్నలిస్టుగా పనిచేస్తూనే ఉద్యోగ, ఉపాధ్యాయ,నిరుద్యోగ యువత సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న మల్లన్న గెలుపు అన్ని వర్గాలకు మేలు చేస్తుందన్నారు. ప్రజా సమస్యలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ యువత సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని నమ్మకం ఉందని చెప్పారు. మల్లన్న ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండి సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు.

## ఐఐటి అడ్వాన్స్‌డ్‌లో కెఎన్ఎస్ విద్యార్థి ప్రతిభ



ప్రజాపక్షం / మిర్యాలగూడ : వెలువడిన ఐఐటి అడ్వాన్స్డ్ ఫలితాల్లో పట్టణంలోని కెవిఎల్ఎన్ విద్యార్థి ఆర్.శ్రవణ్‌కుమార్ 1717వ ర్యాంకు సాధించారని కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ ఫలితంతో నల్లగొండ జిల్లాలోనే ఐఐటీలో కేవీఎల్ఎన్ మేటి అని రుజువైందన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థిని శ్రవణ్‌కుమార్‌ను కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్‌తోపాటు, డైరెక్టర్స్ నరేందర్‌రెడ్డి, పీఎల్ఎన్.రెడ్డి, హనుమంతరెడ్డిలు అభినందించారు.

## పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సేవలు మరువలేనివి

ప్రజాపక్షం/చండూరు : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ మంత్రి దివంగత రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి 7వ వర్ధంతిని ఆదివారం చండూరులో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గుండ్రపల్లి చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఎంతో కృషి చేశాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా,ప్రజా ప్రతినిధిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. పాల్వాయి గోవర్ధన్ రెడ్డి తన రాజకీయ జీవితంలో ఎప్పుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాడుపడిన నాయకుడన్నారు. చివరి వరకు ప్రజా ప్రతినిధిగా ఉంటూ ప్రజాసేవలోనే తుదిశ్వాస విడిచారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, పాల్వాయి సమకాలికులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది విఠల్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రావిరాల నగేష్, శిరంశెట్టి శ్రీధర్‌బాబు, పున్న సైదులు, తేలుకుంట్ల చంద్రశేఖర్, జానయ్య, కట్ట అంజయ్య, గోవర్ధన్‌రెడ్డి, అంజయ్య, ఇరిగి రామకృష్ణ, కొత్త అంజిబాబు, రాపోలు జగదీష్, అన్నెపర్తి యాదగిరి, ఇరిగి భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.



## పట్టువస్త్రాలంకరణలో పాల్గొన్న మాజీ ఎంఎల్ఎ



ప్రజాపక్షం/డిండి : బొగ్గుల దోన మాజీ సర్పంచ్ తండు కవిత చంద్రయ్య దంపతుల కుమార్తె, కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమం ఆదివారం డిండి వ్యాస్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, నాయకులు పొన్నగంటి కృష్ణయ్య, తండు వెంకటయ్య, శ్రీనయ్య, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, గిరమోని శ్రీను, సూరి, జయంత్, తిరుపతయ్య, రషీద్, బాసిద్, జయవర్ధన్, సురేష్, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల చెరువు కాలువ పనులు పునరుద్ధరణ

ప్రజాపక్షం / మాడుగుల పల్లి : మండలంలోని చెరువు పల్లి గ్రామ గార్ల చెరువు కాలువ పునరుద్ధరణ పనులు తన సొంత నిధులు 13 లక్షలతో ప్రారంభించిన తిప్పర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు,చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులు గౌడ్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తన సొంత నిధులతో చెరువుపల్లి గార్ల చెరువు కాలువ పనులను పునరుద్ధరణ చేయించడం జరుగుతుందని చెరువు నిండడం ద్వారా చుట్టూ నాలుగు గ్రామాల రైతులకు ప్రజలకు దాదావు 20వేల ఎకరాల సాగునీరు త్రాగునీరు కు ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సూది రెడ్డి రెడ్డి సుమలత శ్రీనివాస్ రెడ్డి, చెరువు పల్లి మాజీ సర్పంచ్ బొర్రాజు సైదమ్మ సైదులు యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు వడ్డే సైదిరెడ్డి, పాల్వాయి సాగర్, ప్రభాకర్ రెడ్డి, రామస్వామి, కరుణాకర్ రెడ్డి రవీందర్ రెడ్డి,మల్లారెడ్డి, సతీష్ రెడ్డి, సత్యం రెడ్డి, శివారెడ్డి, సైదిరెడ్డి, నాగేష్ మరియు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు

ప్రజాపక్షం/ హాలియా : ఈనాడు దినపత్రిక అధినేత రామోజీరావు మృతికి సంతాపంగా వివిధ పార్టీల నాయకులు హాలియాలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆదివారం హాలియాలో ఏర్పాటుచేసిన రామోజీరావు సంతాప సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి లు మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి పత్రిక రంగానికి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, నియోజకవర్గంలోని ఈనాడు దినపత్రిక విలేకరులు, గౌరీ రాజా రమేష్, కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, కేశ బోయిన జానయ్య, వెంకటరమణ రాజు, బండి రమేష్, సురభి రాంబాబు, ఎడవల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ బాలునాయక్ పరామర్శ



ప్రజాపక్షం/దేవరకొండ : పట్టణంలోని ఖిల్లా బజార్ కాలనీకి చెందిన కుకుడాల శివాజీ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై హైదరాబాద్ లోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ వారి స్వగృహానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, హన్మంతు వెంకటేష్‌గౌడ్, సైదులు, కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కృషి, పట్టుదల, క్రమశిక్షణతోనే ఉన్నత స్థానం



ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : చేపట్టిన పని పట్ల అంకితభావం, సాధించాలనే పట్టుదల, సాధించే క్రమంలో క్రమశిక్షణే ఏ వ్యక్తిని అయినా ఉన్నతస్థానంలో నిలబెడుతుందని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా యాదవ సంఘ భవనంలో జిల్లా యాదవ సమన్వయ సమితి కన్వీనర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ పల్లెబోయిన కాశీరాములు యాదవ్ చంద్రకళ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పల్లె బోయిన కాశీరాములు యాదవ్ లెక్చరర్ గా, ప్రిన్సిపల్ గా, సమాజ సేవకునిగా ఎంతో అంకితభావంతో పని చేసి ఎంతోమందికి స్ఫూర్తిదాతగా నిలిచారని అన్నారు. కుటుంబంతో పాటు సమాజ సేవకూ సమయాన్ని కేటాయిస్తూ ముఖ్యంగా జిల్లాలో యాదవ సమాజం బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు.

## సీతారామచంద్ర ఆలయ వేడుకలు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి ఆలయ 19వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు చేశారు. హోమంలో పలువురు దంపుతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రమోషన్లలో నష్టపోతున్న సీనియర్ బిఈడి ఎస్‌జిటి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేయడం హర్షణీయమని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో ఎస్టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఎస్టీయూ సంఘ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన జిల్లా ఎస్టీయూ ద్వితీయ కార్యవర్గ సమావేశంలో ఎస్టియూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు




ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 20 సంవత్సరాలు పైబడిన సీనియర్ ఎస్‌జిటీలందరిని స్కూల్ అసిస్టెంట్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన విధంగా 10వేల పిఎస్ హెచ్ఎం పోస్టులను ఈ ప్రమోషన్ల షెడ్యూల్‌లోనే భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలను ప్రకటించాలని, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని, స్కావెంజర్ పోస్టులను వెంటనే నింపాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి రూప్లానాయక్,వివిధ మండలాల బాధ్యులు బి.రామచంద్రరెడ్డి,వి.చంద్రశేఖర్,శ్రీనివాసచారి,క్ అంజూర్ భాష,వీరేంద్రవర్మ, ఎస్.భిక్షం, సురగాని లింగయ్య, పాలూరి అంజయ్య, సురేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## షిర్డి సాయిబాబా దేవాలయ చైర్మన్‌గా కర్నాటి రవికుమార్



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** జిల్లా కేంద్రంలోని షిరిడి సాయిబాబా దేవాలయం చైర్మన్‌గా పట్టణానికి చెందిన ప్రముఖవ్యాపార వేత్త కర్నాటి రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇప్పటి వరకు పనిచేసిన చైర్మన్ సవరాల సత్యనారాయణపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఏకంగా సోషల్ మీడియాలో ఆయన వల్ల దేవాలయం పవిత్రత దెబ్బతింటుందని పెద్ద ఎత్తున పోస్టులు పెట్టారు. అతన్ని తక్షణమే తొలగించాలంటూ భక్తులు డిమాండ్ చేశారు. దీంతో నూతన పాలకవర్గం ఎన్నిక అనివార్యమైంది. నూతన చైర్మన్ పదవి కోసం ఈ నెల 5న రవికుమార్‌తో పాటు మరొకరు నామినేషన్ దాఖలు చేశారు.దేవస్థానంలో మొత్తం 109 మంది సభ్యులు ఉండగా ఆదివారం ఎన్నిక నిర్వహించారు. దీంతో మెజార్టీ సభ్యులు రవికుమార్‌కి మద్దతు తెలపడంతో ఆయనను ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకున్నారు. కర్నాటి రవికుమార్ ఎన్నికల పట్ల పలువురు ప్రజాప్రతినిధులు,ఆయా పార్టీల నాయకులు,వ్యాపారులు వేర్వేరు ప్రకటనల ద్వారా హర్షం వ్యక్తం చేశారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకాలను ప్రవేశపెట్టిందని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో తుర్కపల్లి మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు తప్పకుండా అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ ఎంపిటిసి ధనావత్ మోహన్ బాబు నాయక్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, ఏఎస్ఓ నరసింహ, జూనియర్ అసిస్టెంట్ స్వరూప, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని వెంటనే నిలిపివేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానుషమైన రాక్షస దాడిని ప్రపంచదేశాలు ఖండిస్తున్నాయని అయినప్పటికి ఇప్పటికి గాజా మీద దాడులు కొనసాగ్తిస్తున్న ఇజ్రాయిల్ చర్యలను అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి యల్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవన్‌లో జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత కొంత కాలంగా గాజాలో హమాస్ తీవ్రవాదం పేరుతో ఇజ్రాయిల్ దాడులు చేస్తుందని ఐక్య రాజ్యసమితి నిర్ణయాన్ని తుంగలోతొక్కి పాలస్తీనా దేశాన్ని లేకుండా చేయాలని అందులో భాగంగా గాజా గొంతును కోస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. పాఠశాలల మీద దవాఖానాల మీద పునరావాస కేంద్రాల మీద ఎక్కడబడితే అక్కడ నిర్ధాక్షకంగా బాంబులతో, రాకెట్స్‌తో, యుద్ధ ట్యాంకులతో ఇజ్రాయిల్ దాడి చేస్తుందని ఆయన అన్నారు. ఈ దాడి ఫలితంగా వేలాది మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారు.గురువారం ఐరాస శరణార్థి శిబిరం నడుస్తున్న స్కూల్‌పై ఇజ్రాయిల్




ఆర్మీ దాడులు నిర్వహించారని ఆ దాడుల్లో 33 మంది చనిపోయారని ఇతర చోట్ల ఉన్న శిబిరాలపై జరిపిన దాడుల్లో మరికొంత మంది చనిపోయారని ఇది మానవత్వానికి మచ్చ లాంటిదన్నారు. ఐక్యరాజ్యసమితి సూచనలను కూడా లెక్క చేయకుండా ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న ఈ దాడులను ఆపకపోతే భవిష్యత్తులో ప్రపంచదేశాలు ప్రమాదపు అంచుల్లో నెట్టివేయబడుతుందని ప్రపంచ యుద్దానికి దారితీసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సూర్యాపేట ఐప్సో అధ్యక్షులు తొగటి మురళి, జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గోపగాని రవి, బూర సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్‌టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్టీయూ సంఘ పతాకాన్ని ఎస్టీయూ మండలశాఖ అధ్యక్షుడు అత్తి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్టీయూ నాయకులు రామిశెట్టి శ్రీనివాసరావు,ముక్కా మధుసూదన్‌రావు వెంకటరమణ, తేరాల వెంకటేశ్వర్లు,కోటగిరి శివయ్య,కీత శ్రీనివాసరావు,గోవిందు నాయక్, వాసిరెడ్డి అన్నపూర్ణ, కర్నె వెంకటేశ్వరరావు,బుడిగె గోవిందయ్య, పరిమి శ్రీనివాస్‌కుమార్, మంజునాథ్,చింతల శ్రీనివాస్, కుప్పాల రామమూర్తి, చేపూరి నరసింహారావు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం ఏర్పాటు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తూ ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామన హామీని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక పిఆర్‌టియూ భవనంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో ఉద్యమకారుల పాత్ర గొప్పది అన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వం స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. ఉద్యమకారులందరినీ గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని,అమర వీరుల కుటుంబాల కు ప్రకటించిన విధంగా ప్రతినెల 25 వేల




రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం మలిదశ ఉద్యమకారుల రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొలుగూరి కిరణ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి కాసిం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లే పరమేష్, సహాయ కార్యదర్శి పర్వతం వేణు,సహాయ కార్యదర్శి కట్ట శ్రీను,కోశాధికారి కట్ట రమేష్ తోపాటు 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఏడి శైలజ, సెక్టోరియల్ అధికారి వై. రాంబాబు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జడ్‌పి బాలుర పాఠశాల వద్ద జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పాత బస్టాండ్ నుండి పిఎస్‌ఆర్ సెంటర్ వరకు బడిబాట ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎంలు నాగరాణి, ఉదయశ్రీ,రేణుక,ఆంధ్రయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## గంధమళ్లకు బస్సు సౌకర్యం కల్పించాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని గంధమల్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో, మండలంలో చివరి గ్రామమైన గంధమల్ల గ్రామానికి ఆర్టీసీ బస్సుసౌకర్యం లేదని, ఆర్టీసీబస్సు సౌకర్యం లేక గ్రామస్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవడానికి బస్సులు రావడంలేదని తెలిపారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలకుంట్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## అక్షరయోధుడు రామోజీరావు

**ప్రజాపక్షం/సూర్యాపేట :** ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు అకాల మరణం పత్రికా రంగానికి తీరనిలోటని వివిధ హోదాల్లో పనిచేస్తున్న సూర్యాపేట జర్నలిస్టులు అన్నారు. ఆయన మృతి పట్ల జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్‌సెంటర్ వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా రామోజీరావు గుర్తింపు పొందారని అన్నారు. ఆయన ఏర్పాటు చేసిన అనేక సంస్థల్లో ఎంతో మందికి ఉపాధి కల్పించారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు ఎన్నటికి మరువలేనివని అందుకే జర్నలిజం దిక్సూచి రామోజీరావు కొని కొనియాడారు. పత్రికా రంగాల్లో రామోజీరావు ఒక లెజెండ్‌గా నిలిచిపోయారని గుర్తుచేశారు.అనంతరం రామోజీరావు ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు



మౌనం పాటించారు. సంతాపం ప్రకటించిన వారిలో గుండా శ్రీనివాస్‌గుప్తా, చల్లా చంద్రశేఖర్,రాంబాబు, రవీందర్, రాపర్తి మహేష్, బత్తుల మారయ్య, మల్లిఖార్జున్,విజయ్, సురేష్, నజీర్, వెంకటయ్య, గట్టు అశోక్, వీరయ్య, కృష్ణ, శ్రీనివాస్,నాగేందర్,బ్రహ్మాచారి, సైదులు, శంకర్, శ్రవణ్, రామాచారి, బాచి పాల్గొన్నారు.

## ఆలయ పనులు పూర్తి చేయండి

**ప్రజాపక్షం/యాదగిరిగుట్టః** ప్రభుత్వం యాదాద్రి దేవాలయం పునర్నిర్మాణం కొరకు రూ.1200 కోట్లు కేటాయించి కొనసాగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం యాదాద్రి ఆలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండపైన భక్తుల సంఖ్య పెరిగినందున సౌకర్యాలు పూర్తిస్థాయిలో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే మరుగుదొడ్లు, మూత్రశాలలు భక్తులకు సరిపోయే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. కొండపైననే సత్యనారాయణవ్రత పూజలు చేసుకొనేలా నిర్మాణాలు చేయాలన్నారు. భక్తులకు మైక్ల ద్వారా శ్రీలక్ష్మీ నరసింహస్వామి నామస్మరణ వచ్చేలాఏర్పాట్లు చేయాలన్నారు.కొండపైకి వెళ్లే వాహనాల ప్రవేశ రుసుము రూ.500లకు బదులు రూ.200 తీసుకోవాలి తెలిపారు. దేవస్థాన విద్యుత్ ఈఈ పై అవినీతి అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకొని ఇక్కడి నుండి బదిలీ చేయాలన్నారు.